News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :45 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 2, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

అమెరికాలో బ్యారేజీ కుంగిపోలేదా? అని కేసీఆర్ ఎదురు ప్రశ్న వేస్తున్నారు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నీటి పారుదల రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శ
- దేశంలోనే రైతులకు పంట బీమా ఇవ్వని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వ్యాఖ్య
- కమీషన్ల కోసం ప్లాన్, డిజైన్లు లేకుండా ప్రాజెక్టులు నిర్మించారన్న మంత్రి

సీకే న్యూస్ హైదరాబాద్ : మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయని అంటుంటే అమెరికాలో బ్యారేజీ కుంగిపోలేదా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎదురు ప్రశ్న వేస్తున్నారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నీటి పారుదల రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన జిల్లాల పర్యటనలో మాట్లాడుతున్న ప్రతి మాట అబద్ధమే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంట బీమా ఇవ్వలేదన్నారు. అసలు దేశంలోనే పంట బీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.

వివరాలు 2లో..

మైక్ సమస్య వస్తే కరెంట్ కోతలని అబద్ధాలు చెప్పడమా?

కేసీఆర్‌పై మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం

- బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారన్న భట్టివిక్రమార్క
- కేసీఆర్ కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శ
- కేసీఆర్ తాను కట్టిన ఇంటిని తానే తగులబెట్టి పోయారన్న ఉపముఖ్యమంత్రి
- కేసీఆర్ ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు చేశారని వ్యాఖ్య

సీకే న్యూస్ హైదరాబాద్ : పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇంతలా అబద్ధాలు చెబుతారా? ఇలా దిగజారుతారా? ఆయన మాట్లాడుతుంటే మైక్ సమస్య వస్తే కరెంట్ కోతలని అబద్ధాలు మాట్లాడారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతలు చాలామంది కాంగ్రెస్‌లో చేరడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ మాటల్లో కొంచెం కూడా వాస్తవం లేదన్నారు. కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ తాను కట్టిన ఇంటిని తానే తగులబెట్టి పోయారని విమర్శించారు. కేసీఆర్ ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు చేశారని ఆరోపించారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ ఉందని, దూరంగా ఉండటం వల్ల థర్మల్ పవర్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చవుతోందన్నారు. అలాగే పర్యావరణ అనుమతులు పొందడంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. తెలంగాణకు 4వేల కోట్ల మెగా వాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలో ఉందని పేర్కొన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ నిర్మించాల్సి ఉందని... కానీ కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో ప్లాంట్‌ను చేపట్టారన్నారు.

మార్చిలో రికార్డు స్థాయి జీఎస్టీ వసూళ్లు

- 11.5 శాతం వృద్ధితో రూ.1.78 లక్షల కోట్లుగా నమోదు
- జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టాక రెండవ అత్యధిక స్థాయి ఆదాయం
- గణాంకాలు వెల్లడించిన ఆర్థిక మంత్రిత్వశాఖ

వివరాలు 2లో..

పెన్షన్లు ఆలస్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు

- వైసీపీ ప్రభుత్వం కావాలనే పెన్షన్లను ఆలస్యం చేస్తోందన్న షర్మిల
- 3వ తేదీ నుంచి వారం పాటు పెన్షన్లు ఇస్తామని సీఎస్ చెప్పారని వెల్లడి
- వెంటనే పెన్షన్లు ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు.. షిండేలు కాంగ్రెస్‌లోనే ఉన్నారు

- నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నేతలే ప్రభుత్వాన్ని కూలుస్తారని వ్యాఖ్య
- కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే... ఎందుకు ఓడిపోయామో అర్థం కావడం లేదన్న కేటీఆర్
- ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని రేవంత్ రెడ్డి 30వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని నిలదీత
- మన నాయకుడు ఫెయిల్ కాలేదు... ఓటమిలో ప్రజల తప్పు లేదన్న కేటీఆర్
- పథకాలను మనం ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామన్న కేటీఆర్

వివరాలు 2లో..

పెట్రోల్, డీజిల్ కార్లను వదిలించుకోవడం...

అసాధ్యమేమీ కాదు

- కష్టమే కావొచ్చు.. కానీ అసాధ్యం కాదని అభిప్రాయపడిన కేంద్రమంత్రి
- దేశాన్ని గ్రీన్ ఎకనామీగా మార్చడానికి హైబ్రిడ్ వాహనాలపై జీఎస్టీని తగ్గిస్తామన్న గడ్కరీ
- దేశంలోని 36 కోట్లకు పైగా పెట్రోల్, డీజిల్ వాహనాలను వదిలించుకోవాల్సి ఉందని వ్యాఖ్య

సీకే న్యూస్ హైదరాబాద్ :త్వరలో పెట్రోల్, డీజిల్ వాహనాలను తొలగించా లని... ఇదేమీ అసాధ్యమైనది కాదని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశాన్ని గ్రీన్ ఎకానమీగా మార్చేందుకు పెట్రోల్, డీజిల్ కార్లను పూర్తిగా వదిలించుకోవడం నూటికి నూరు శాతం సాధ్యమే అన్నారు. ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... ఇది కష్టమే కావొచ్చు.. కానీ అసాధ్యం కాదని అభిప్రాయప డ్డారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడా నికి... దేశాన్ని గ్రీన్ ఎకనామీగా మార్చడానికి హైబ్రిడ్ వాహనాలపై జీఎస్టీని తగ్గిస్తామన్నారు.

వివరాలు 2లో..

తీహార్ జైలుకు ఢిల్లీ సీఎం

- కేజ్రీవాల్ కు జ్యుడీషియల్ కస్టడీ.. తీహార్ జైలుకు వెళ్తున్న తొలి సీఎం కేజ్రీవాల్
- కేజ్రీవాల్ కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
- తీహార్ జైలుకు కేజ్రీవాల్ తరలింపు
- మార్చ్ 22న కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసిన ఈడీ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు షాక్ తగిలింది. కేజ్రీవాల్ కు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏప్రిల్ 15వ తేదీ వరకు (14 రోజులు) జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కేజ్రీవాల్ కు కోర్టు విధించిన ఈడీ కస్టడీ ముగిసింది. దీంతో, ఆయనను ఈరోజు కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో కేజ్రీవాల్ కు కోర్టు జ్యుడీషియల్

నన్ను, భద్రతా సిబ్బందిని బ్లేడ్లతో కోశారు

- సంచలన విషయాలు వెల్లడించిన పవన్
- తనను కలిసేందుకు వచ్చేవారిలో కిరాయి మూకలు కూడా ఉంటున్నాయని వెల్లడి
- సన్నటి బ్లేడ్లతో దాడి చేస్తున్నారని వివరణ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సంచలన విషయాలు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గ నేతలతో సమావేశమైన పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తాను అందరినీ కలవాలని భావిస్తానని, అయితే ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కోసారి ప్రోటోకాల్ పాటించకపోతే సమస్యలు వస్తాయని అన్నారు. ఇటీవల తనను కలిసేందుకు ఎక్కువ మంది వచ్చినప్పుడు, వారిలో కిరాయి మూకలు కూడా చొరబడుతున్నాయని, సన్నటి బ్లేడ్లు ఉపయోగించి భద్రతా

పింఛనుదారులకు డబ్బులు ఇవ్వకుండా ఆపిందెవరు?

- పెన్షన్లు, వాలంటీర్ల వ్యవహారంపై పేర్ని నాని ప్రెస్ మీట్
- పెన్షన్లను అడ్డుకునేందుకు చంద్రబాబు తన తాబేదార్లతో ప్రయత్నించారని ఆరోపణ
- చంద్రబాబుది పెత్తందారీ మనస్తత్వం అని విమర్శలు

వివరాలు 2లో..

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు.. షిండేలు కాంగ్రెస్‌లోనే ఉన్నారు

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదని... నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నేతలే ప్రభుత్వాన్ని కూలుస్తారని, ఏక్‌నాథ్ షిండేలు వారి పార్టీలోనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం నల్గొండలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నల్గొండ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే ఎందుకు ఓడిపోయామో అర్థం కావడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అధికారంలోకి వచ్చాక 30వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని... కానీ వారు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ మాటలు విని మోసపోయామని ప్రజలు వందరోజుల్లోనే గ్రహించారన్నారు. రుణమాఫీ హామీ నెరవేరిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయండి... లేదంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెయిలైంది మన నాయకుడు కాదు.. అలాగని తప్పు ప్రజలది కాదన్నారు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు... కానీ మన ప్రభుత్వం చేసిన మంచి పనుల్ని ప్రజల్లోకి మనం తీసుకువెళ్లలేకపోవడంతో ఓడిపోయామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే మంచి వేతనాలు ఇచ్చినప్పటికీ ఒకటో తారీఖున జీతం రాలేదని మనకు ఉద్యోగులు దూరమయ్యారన్నారు.

మనం బాగా పని చేస్తే ఫలితం వస్తుందని... 2018లో ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తంలో 12కి 11 అసెంబ్లీ సీట్లు గెలిచామని గుర్తు చేశారు. నల్గొండ పార్లమెంట్‌లో ఆరు గెలిచామన్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ, భువనగిరి స్థానాల్లో ఓడిపోయామన్నారు. ఇప్పుడు 11 సీట్లు గెలిచిన కాంగ్రెస్ ఈ రెండు ఎంపీ నియోజకవర్గాల్లో ఎందుకు ఓడదో ఆలోచించి పని చేయాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలను సునిశితంగా గమనిస్తున్నారన్నారు.

ఉద్యోగం మారినా పీఎఫ్ గురించి టెన్షన్ అక్కర్లేదిక.. ఈపీఎఫ్ వో కొత్త రూల్

- నేటి నుంచి అమలులోకి వచ్చిన ఆటోమేటిక్ అకౌంట్ ట్రాన్స్ ఫర్
- పాత ఖాతాలోని సొమ్ము మొత్తం కొత్త ఖాతాలోకి బదిలీ
- ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకునే పనిలేకుండా మార్పులు చేసిన ప్రభుత్వం

కొత్త అవకాశాలు, మెరుగైన వేతనం కోసం ఉద్యోగం మారిన వారు ఎదుర్కొనే ప్రధాన సమస్య ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ లింక్ చేయడం.. ఇప్పటి వరకు దీనికోసం కొత్త సంస్థ నుంచి మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగం మారిన ప్రతిసారీ ఈ దరఖాస్తు ప్రక్రియ తప్పనిసరిగా చేయాల్సిందే. లేదంటే పీఎఫ్ ఖాతా సీనియారిటీ లెక్కల్లోకి రాదు. దీంతో ఉద్యోగస్తులు పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని పొందలేరు. అయితే, ఇకపై ఈ ఇబ్బంది ఉండదని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్వో) కొత్త రూల్ 'ఆటోమేటెడ్ పీఎఫ్ అకౌంట్ ట్రాన్స్ ఫర్ సిస్టం' ను తీసుకొచ్చింది.

ఈ నెల 1 (ఈరోజు) నుంచే అమలులోకి వచ్చిన ఈ కొత్త నిబంధన ప్రకారం.. ఉద్యోగం మారిన సందర్భంలో సదరు ఉద్యోగి పీఎఫ్ అకౌంట్లు కూడా ఆటోమేటిక్ గా విలీనం అవుతాయి. పాత ఖాతాలో ఉన్న నిధులు కొత్త ఖాతాలోకి బదిలీ అవుతాయి. దీంతో పీఎఫ్ ఖాతాలో సీనియారిటీ విషయంలోనూ టెన్షన్ పడాల్సిన అవసరం ఉద్యోగికి ఉండదు. సాధారణంగా పీఎఫ్ ఖాతాలో నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకున్నప్పుడు కొంత మొత్తం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఐదేళ్ల సర్వీసు దాటిన ఖాతాల నుంచి సొమ్ము తీసుకున్నప్పుడు ఈ ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. తాజాగా అమలులోకి వచ్చిన రూల్ తో ఉద్యోగం మారినా పీఎఫ్ ఖాతా సీనియారిటీ విషయంలో మార్పుండదు కాబట్టి ఈ ట్యాక్స్ మినహాయింపు ప్రయోజనం పొందే అవకాశం కలుగుతుంది.

నన్ను, భద్రతా సిబ్బందిని బ్లేడ్లతో కోశారు

- మొదటి పేజి తరువాయి

సిబ్బందిని కోసేస్తున్నారని, తనను కూడా కోశారని పవన్ వెల్లడించారు. మొన్న పిఠాపురంలో కూడా ఇది జరిగిందని తెలిపారు. అందువల్ల అందరినీ కలవలేకపోతున్నామని చెప్పారు. మన ప్రత్యర్థి పార్టీ పన్నాగాలు మీకు తెలుసు కాబట్టి, అందుకు తగినట్టుగా మనం జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

అమెరికాలో బ్యారేజీ కుంగిపోలేదా? అని కేసీఆర్ ఎదురు ప్రశ్న వేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

విద్యుత్ విషయంలో ఎంతో సాధించామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. కేసీఆర్ డిప్రెషన్, ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని... అందుకే అబద్ధాలు చెప్పారని విమర్శించారు. తన పార్టీ మిగలదనే భయం ఆయనలో ప్రారంభమైందన్నారు. జాతీయ పార్టీ అని చెప్పుకున్నారు... కానీ ఇంత త్వరగా ఏ పార్టీ కూడా కుప్పకూలలేదన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఆ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందన్నారు.నీటి పారుదల రంగం గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. కమీషన్ల కోసం ప్లాన్, డిజైన్లు లేకుండా ప్రాజెక్టులు నిర్మించారన్నారు. కాళేశ్వరంపై మాట్లాడేందుకు ఆయనకు సిగ్గుండాలని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందన్నారు. కాళేశ్వరం కోసం విద్యుత్ ఖర్చు ఏడాదికి రూ.10వేల కోట్లు అవుతోందన్నారు. ఎన్టీపీసీకి సహకరించి ఉంటే 4వేల మెగావాట్ల విద్యుత్ ఉచితంగా వచ్చేదన్నారు.

నియోజకవర్గం అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరాను

తన నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను అధికార కాంగ్రెస్ పార్టీలో చేరానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన కూతురు కడియం కావ్యతో కలిసి హన్మకొండలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆర్ నాగరాజును, ఆ తర్వాత మంత్రి కొండా సురేఖ దంపతులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రజలను మరోసారి మోసం చేసేందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జిల్లాల పర్యటనకు వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుత కరవు పరిస్థితులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తే ప్రజలు తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు.

పింఛనుదారులకు డబ్బులు ఇవ్వకుండా ఆపిందెవరు?

ఏపీలో పెన్షన్లు, వాలంటీర్ల వ్యవహారం తీవ్ర రూపు దాల్చింది. దీనిపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించారు. పింఛనుదారులకు డబ్బులు ఇవ్వకుండా ఆపిందె వరు? అని మండిపడ్డారు. ఏపీలో 66 లక్షల మంది పింఛను దారులు ఉన్నారని, 2.50 లక్షల మంది వాలంటీర్ల ద్వారా, మూడ్రోజుల పాటు పెన్షన్లు అందించే కార్యక్రమం జరుగుతుందని, కానీ చంద్రబాబు కారణంగా ఈ కార్యక్రమం ఆగిపోయిందని మండిపడ్డారు. చంద్రబాబు తన తాబేదార్లతో ఢిల్లీ నుంచి మండల స్థాయి వరకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. తాటి చెట్టు, వేప చెట్టులా వందలు, వేల సంవత్సరాలు బతకనక్కర్లేదు... నీ 14 ఏళ్ల హయాంలో ముసలివాళ్లకు, దివ్యాంగులకు ఇంటికి వెళ్లి పెన్షన్ ఇద్దామన్న ఆలోచన ఏనాడైనా వచ్చిందా? అంటూ చంద్రబాబు నిలదీశారు. నువ్వొక పెత్తందారీ మనస్తత్వం ఉన్న వాడివి కాబట్టి నీకు అలాంటి ఆలోచనలు రావు... నీకు పేదల పట్ల జాలి ఉండదు, పేదలను ఓటు బ్యాంకుగానే చూస్తావు, పేదలను మనుషులుగానే చూడవు అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు.

వాలంటీర్లను పక్కనపెట్టండి అని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇవ్వగానే

టీడీపీ వాళ్లు తుళ్లింతలు, కేరింతలతో సంబరాలు చేసుకున్నారని వెల్లడించారు. ఇవాళేమో తలుపు సందులో తోక ఇరుక్కున్న కోతిలాగా తన్నుకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబూ... నువ్వే కాదు, నీ తల్లో జేజమ్మ దిగివచ్చినా ఏపీలో పెన్షన్ల ఆపలేరని పేర్ని నాని స్పష్టం చేశారు.

ఇదేం వెరైటీ : హైదరాబాద్ లో హలీం దోశలు

రంజాన్ అంటే మనకు టక్కున గుర్తుకు వచ్చే వంటకం హలీమ్. ముస్లింలే కాదు కులమతాలకు పట్టింపు లేకుండా దీనిని తినేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. రుచికరమైన హలీమ్‌కు మన హైదరాబాదే ప్రసిద్ధి గాంచింది. హైదరాబాద్ అంటేనే వెరైటీ ఫుడ్ లకు పెట్టింది పేరు. అందులోనూ హలీమ్‌ను హైదరబాద్ లో తినకుండా బహుశా ఉండరేమో. అయితే ఇప్పుడు హలీమ్ దోశ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వినడానికి కాస్త వెరైటీగా ఉంది కదా.. కానీ తిన్నవాళ్లు మాత్రం టేస్ట్ సూపర్ గా ఉందంటున్నారు. ఇది విజయనగర్ కాలనీలోని ఓ హోటల్ లో ఈ హలీమ్ దోశను స్పెషల్ గా చేస్తున్నారు. సోషల్ మీడియాలోసర్క్యులేట్ అవుతున్న ఈ వైరల్ రీల్ హలీమ్ దోశ తయారుచేసే విధానాన్ని చూపుతుంది, సాధారణ దోశ పైన చిన్న టిన్ హలీమ్ ను పోసి రౌండగా రాస్తారు. ఆ తర్వాత దానిపై జున్ను వేస్తారు. హైదరాబాద్ అంటే దోశ, హలీమ్ లకు ప్రసిద్ధి గాంచింది. అలాంటిది ఈ మిక్సింగ్ ఐటమ్ ఫుడ్ లవర్స్ ను ఆకట్టుకుంటుంది.

ఉపావాసాలుండే ముస్లింలతో పాటు హిందువులు కూడా హలీమ్ ను చాలా ఇష్టంగా కొనుక్కుని తింటారు. దీనిని ఇంట్లో తయారు చేసుకోవడం కొంచెం కష్టమే. ఇరాన్ లో పుట్టిన వంటకాన్ని తయారు చేయడానికి ఎనిమిది నుండి తొమ్మిది గంటల సమయం పడుతుంది. హైదరాబాద్ నగరంలో హలీం తయారీలో పిస్తాహౌస్ అంతర్జాతీయంగా పేరుగాంచింది. ప్యారడైస్, కేఫ్ 555, హైదరాబాద్ హౌస్ వంటి సంస్థలు కూడా హలీం తయారుచేస్తాయి. శాకాహారులకు కూడా వెజిటేరియన్ హలీమ్ అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం చికెన్ హలీమ్ రూ.270 వరకు, మటన్ హలీమ్ రూ.350 వరకు ధర పలుకుతోంది.

ఏపీ చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకుడు

ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం ఏపీకి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను పంపాలని నిర్ణయించింది. పోలీసులు, సాధారణ, ఎన్నికల వ్యయ పరిశీలకులను నియమించింది. ఈ క్రమంలో నేడు ఈసీ ప్రత్యేక పరిశీలకుడు రామ్మోహన్ మిశ్రా నేడు ఏపీకి చేరుకున్నారు. ఆయనకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా స్వాగతం పలికారు. మిగిలిన ఇద్దరు పరిశీలకులు రేపు (ఏప్రిల్ 2) రాష్ట్రానికి రానున్నారు. ఏపీలో ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం నుంచి సన్నద్ధం కానుంది.

మార్చిలో రికార్డు స్థాయి జీఎస్టీ వసూళ్లు

గత నెల మార్చిలో రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్ల జీఎస్టీ ఆదాయం వసూలైంది. ఏడాది ప్రాతిపదికన 11.5 శాతం వృద్ధి నమోదయిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఇదే రెండవ అత్యధిక స్థాయి వసూలు అని తెలిపింది. దేశీయంగా వ్యాపార, వాణిజ్య లావాదేవీలు 17.6 శాతం మేర పెరగడం ఈ స్థాయి వసూళ్లకు దోహదపడిందని పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో దృఢమైన ఆదాయానికి ఈ వసూళ్లే ప్రతిబింబమని వ్యాఖ్యానించింది.

ఇక సంవత్సరం ఏప్రిల్ 2023-మార్చి 2024 కాలంలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.20.14 లక్షల కోట్లుగా నమోదయ్యాయని పేర్కొంది. అంతక్రితం ఏడాదితో పోల్చితే ఇది 11.7 శాతం ఎక్కువని తెలిపింది. ఆర్థిక సంవత్సరం 2024లో నెల సగటు స్థూల వసూళ్లు రూ. 1.68 లక్షల కోట్లుగా ఉన్నాయని, అంతకుముందు సంవత్సరం ఇది రూ.1.5 లక్షల కోట్లుగా ఉందని ప్రస్తావించింది. కాగా ఏప్రిల్ 2023లో అత్యధికంగా రూ. 1.87 లక్షల కోట్ల జీఎస్టీ ఆదాయం వసూలైన విషయం తెలిసిందే.

పెన్షన్లు ఆలస్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు

:ఏపీలో పింఛన్ల పంపిణీ అంశం రాజకీయ రంగు పులుముకుంది. వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయించరాదని ఈసీ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పింఛన్లు ఇవ్వకుండా టీడీపీ అడ్డుకుందని వైసీపీ నేతలు... కావాలనే ప్రభుత్వం పింఛన్లను ఆలస్యం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ... కావాలనే వైసీపీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు. పింఛన్లు పంపిణీ చేయడానికి రాష్ట్రంలో వాలంటీర్లు తప్ప ఉద్యోగులు లేరా? అని షర్మిల ప్రశ్నించారు. పింఛన్లను ఆలస్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంపై తాను చీఫ్ సెక్రటరీతో మాట్లాడానని... 3వ తేదీ నుంచి వారం పాటు పెన్షన్లు ఇస్తామని వారు

ని అన్నారు. అంటే లబ్ధిదారులు పెన్షన్లు అందుకోవడానికి వారం రోజులు ఆగాలా? అని ప్రశ్నించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ (డీబీటీ) ద్వారా పెన్షన్లు ఇవ్వాలని ఈసీ ఆదేశిస్తే ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. డీబీటీ ద్వారా పెన్షన్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే పెన్షన్లను ఇవ్వకపోతే ఎక్కడికక్కడ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పెట్రోల్, డీజిల్ కార్లను వదిలించుకోవడం... అసాధ్యమేమీ కాదు

- మొదటి పేజి తరువాయి

దేశంలోని 36 కోట్లకు పైగా పెట్రోల్, డీజిల్ వాహనాలను వదిలించుకోవాల్సి ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ లక్ష్యం సాధించేందుకు ఎలాంటి టైమ్ లైన్ లేదన్నారు. హైబ్రిడ్ వాహనాలపై జీఎస్టీని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12 శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపించినట్లు చెప్పారు. ఈ డిమాండ్‌ను పరిశీలిస్తున్నామన్నారు. జీవ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశం ఇంధన దిగుమతులను తగ్గించగలదన్నారు. తాను 2004 నుంచి ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెడుతున్నానని, రానున్న అయిదు నుంచి ఏడేళ్లలో పరిస్థితులు మారతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంధన దిగుమతులపై మనం ప్రతి ఏటా రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ఈ ఇంధన దిగుమతిని ఆపగలిగితే ఈ మొత్తంతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని, గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చునని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రత్యామ్నాయ, జీవ ఇంధనాలు అందుబాటులోకి వస్తాయని, ఈ కల నిజమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నానన్నారు. బజాజ్, టీవీఎస్, హీరో వంటి కంపెనీలు కూడా ఫ్లెక్స్ ఇంజిన్లను ఉపయోగించి మోటార్ సైకిళ్లను తయారు చేయాలని యోచిస్తున్నాయని తెలిపారు.

త్వరలో ఆటో రిక్షాలు కూడా ఇలాంటి టెక్నాలజీని ఉపయోగించబోతున్నాయన్నారు.

తాను ప్రస్తుతం హైడ్రోజన్‌తో నడిచే కారులో ప్రయాణిస్తున్నానని వెల్లడించారు. ప్రతి రెండో ఇంట్లో కరెంటుతో నడిచే కార్లను చూడవచ్చునన్నారు. దేశవ్యాప్తంగా 350 బయో సీఎన్జీ ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. ఇంధన దిగుమతి ముగుస్తుందని.. దేశం ఆర్థిక స్వావలంభన సాధిస్తుందని.. ఈ విషయంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు.

ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయి, నిధుల కోరతతోనే పెన్షన్ అందించలేక తెలుగుదేశం పార్టీ పై అసత్యపు ప్రచారాలు

తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి (సీ కే న్యూస్)గూడూరు లో పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు, డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ. పేదలకు అందించాల్సిన పెన్షన్ ను %ఖఱూ% నిలిపివేసిందని అసత్యపు ప్రచారాలు చేయొద్దని పెన్షన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు 13 వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టింది అని రాష్ట్రంలో 1 లక్ష 35 వేల మంది సచివాలయ సిబ్బంది,గ్రామ కార్యదర్శులు,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.

గూడూరు పట్టణం నందు 5568 మందికి 1 కోటి 67 లక్షల 89 వేలు అందించాలి

గూడూరు రూరల్ మండలం నందు 8560 మందికి గాను 2 కోట్ల 58 లక్షల 62 వేల రుపాయులు అందించాలి.

చిల్లకూరు మండలం నందు 7399 మందికి గాను 2 కోట్ల 22 లక్షల 29,500 అందించాలి

కోట మండలం నందు 7224 మందికి 2 కోట్ల 17 లక్షల 31 వేలు అందించాలి.

వాకాడు మండలం 5473 మందికి గాను 1 కోటి 69 లక్షల 8 వేల రుపాయులు అందించాలి.

చిట్టమూరు మండలం నందు 6020 మందికి గాను, 1 కోటి 79 లక్షల 55 వేల రుపాయులు అందించాలి.

నియోజకవర్గంలో దాదాపుగా 40 వేల 244 పెన్షన్లు కు గాను 10 కోట్ల 62 లక్షల 65 వేల రూపాయులు అందించాలి.

ప్రభుత్వం నుండి ఇప్పటికి ట్రెజరీ లో అమౌంట్ జమకాలేదు అవేవి చేయకుండానే ప్రభుత్వం కావాలనే %ఖఱూ% పైన అసత్యపు ప్రచారాలు చేస్తుంది. ఇకనైనా అవి మానుకుని ముందు పేదలకు పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా అయిన అందిచేలా చర్యలు తీసుకోండి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర రెడ్డి , పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, కార్యదర్శి దువ్వూరు రవీంద్ర రెడ్డి, వెంకటేశ్వర్లు,నియోజకవర్గ %ాజ% సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య, %చీూఖీ% సభ్యులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథల కండగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి.-కొమ్మ గిరి వెంకటేశ్వర్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,భద్రాచల పట్టణంలో అభాగ్యులైన అనాథలకు తమకున్న దాంట్లో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు భోజన సదుపాయం కల్పించటం జరిగిందని కొమ్మ గిరి వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచల పట్టణంలో అనేకమంది ఒక పూట అన్నం తినడానికి దొరకక ఎందరో వృద్ధ దంపతులు ఇబ్బంది పడుతున్నారని, సేవ గుణం ఉన్న మానవతా వాదులు ముందుకొచ్చి వృద్ధ దంపతులకు భోజన సదుపాయాన్ని అందిం చేందుకు సహకరించాలని వారు కోరారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి పేద వృద్ధ వికలాంగుల అనాథల కోసం వారిని ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా సహకరిస్తుందని, ప్రతి ఒక్క మానవతావాది, హృదయం కలిగిన సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితికి సహకరించి ఆదరిస్తారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు భూక్య కిషన్, వినోద్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ను ప్రారంభించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి

బస్టాండ్ ఇన్ గేట్ ప్రాంగణంలో
ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న
గౌ॥ శ్రీమతి యు.రాజ్యలక్ష్మి గారి
స్వాగతం - సుస్వా
ఇట్లు : ఆటో ఓనర్స్
యన్ సత్తుపల్లి

సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక బస్టాండ్ ఇన్ గెట్ సమీపంలో వేసవికాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రమును సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించ దగిన విషయమని అన్నారు. స్వలాభం చూసుకోకుండా పరులకు ఎంతో కొంత సహాయం చేయాలని సంకల్పం ఉన్న బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు అభినందనీయులు అన్నారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ ,మే నెలలో మినరల్ వాటర్ ను ప్రయాణికులకు ప్రతిరోజు అందించడం చాలా గొప్ప విషయమని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఐ త్రి రాంకుమార్, ఎస్ ఎం బాలస్వామి, బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ నాయకులు అంబోజు శ్రీనివాసరావు, ఎస్కే గున్ షావలి, నందిపాటి రవి, జీవన్ రావు, బాజీ, మేకల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం

- బి.జే.పి, బి.ఆర్.ఎస్ లకు డిపాజిట్లు దక్కవు



చేగుంట. ఏప్రిల్ 01. (సీ కే న్యూస్) మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మహమ్మద్అప్సర్%ం%దామోదర్ రెడ్డి ,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు యువకుడు పేద ప్రజల బాగోగులు తెలిసిన మానవత్వం పరిమళించే మనసున్న మంచి మనిషి కాబట్టి అభివృద్ధి తోపాటు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పిస్తారని ఉద్ఘాటించారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో అపారమైన జ్ఞానం ఉన్న నీలం మధు ఒక యువ నేత అని కొనియాడారు. నీలం మధు ఒక సర్పంచ్ గా తన విధానాలు, వ్యూహాలతో ఎన్నో అద్భుతాలు చేసి అభివృద్ధి చేశారన్నారు. అంతేకాదు మానవ జీవితానికి సంబంధించి అనేక విషయాలను తన అనుభవాలతో ప్రజల మనస్సు దోచుకున్నాడని వివరించారు. తన నియమాలను, పద్ధతులను ఇప్పటికీ విధిగా పాటించి అన్ని రంగాల్లో నీలం మధు విజయం సాధించారన్నారు. ఎందుకంటే రాజ్యాన్ని పాలించే నాయకుడు సరైన మార్గంలో నడిస్తేనే తమ రాజ్యం కూడా మంచిగా ఉంటుందని వివరించాడు. నీలం మధు పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. అయితే ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యర్థులు ఉండటం సహజం. వారికి భయపడకుండా నీలం మధు ధైర్యంగా ఎదుర్కొని నిలబడి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తారనీ స్పష్టం చేశారు. రాజకీయాల్లో నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి నాయకత్వం వహించే ఉత్తమ లక్షణాలు ఉన్న నీలం మధు అనేక విషయాల్లో అపార అనుభవం గడించిన నీలం మధు పక్కా విజయకేతనం ఎగరేస్తాడని వివరించాడు. అంతేకాదు నీలం మధు పాలనలో కుల మతాలకు అతీతంగా వర్గ వెభాధాలకు తావు లేకుండా కచ్చితంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాడని వివరించాడు. నీలం మధు నిజమైన రాజకీయ నాయకుడు రాజనీతి శాస్త్రంపై పూర్తి అవగాహన కలిగి ఉన్న మధన్న గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. నీలం మధు ను గెలిపిస్తే ఎల్లప్పుడూ న్యాయబద్ధంగా ఉండి ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తూ. నీతి, వివేకం, విజ్ఞానంతో, సమాజ పురోగతికి పాటుపడి నిజమైన రాజకీయ నాయకుడు గా మంచి పేరు తెచ్చుకుంటారు అని బుడ్డ భాగ్యరాజ్ వివరించారు. నీలం మధు ఏదైనా నిర్ణయం తీసుకుంటే అందరి అభిప్రాయాలను తెల్సుకుని అందరికీ నచ్చే విధంగా అందరూ మెచ్చే విధంగా నిర్ణయాలను తీసుకోనీ ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్తాడని బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. నీలం మధు ప్రజాసేవపై నిరంతరం ఆసక్తి చూపి, సామాజిక సేవే భగవంతుని సేవ అనే భావనతో ప్రతి నిత్యం ప్రజల కోసం పని చేసే నాయకుడని వివరించాడు. ప్రజలే ఆయన బలగం, ప్రజలే ఆయన బలం అని నిరూపించుకోవడానికి ఇది చక్కటి అవకాశం అని అన్నారు.ఈ మీడియా సమావేశంలో లంబవెంకటేష్ యాదవ్, దొంతి యాదగిరి,ఆకుల కుమార్,పన్నీర్ రాము,మంజు నాగరాజుగౌడ్, గడ్డంప్రశాంత్ కుమార్,మహేష్ యాదవ్ తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

నేను మద్యం మత్తులో ఉండగా వేలిముద్రలు వేయించుకొని భూమి ఆక్రమణ చేశారని తిరుపతి జిల్లా చిలుకూరు మండలం ఏరూరు గ్రామమునకు చెందిన దగ్గులూరు వెంకటయ్య

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కి
- సోమవారం నాడు గ్రీవెటండేలో ఫిర్యాదు

దుగ్గులూరు రమణయ్య తండ్రి వెంకటయ్య అను
నేను నివసిస్తున్న పూరీ ఇల్లు ఏరూరు
గ్రామపంచాయతీ చిల్లకూరు
మండలం తిరుపతి జిల్లా

తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి: (సీ కే న్యూస్)తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ఏరూరు గ్రామపంచాయతీకీచెందిన. ఎస్సీ వర్గానికి చెందిన దగ్గులూరు రమణయ్య తండ్రి వెంకటయ్య అలియాస్. (తిరుపాలయ్య) అనే.నేను గత 20సంవత్సరాలుగా తాటాకుల పూరి ఇంట్లోనే నివాసం ఉంటున్నాను కనీసం ఇంతవరకు విద్యుత్ సౌకర్యం కూడానాకు మంజూరు కాలేదు కనీసం అధికారులు గానీ ఏ రాజకీయ నాయకులు గాని మాకుహౌసింగ్క కాలనీకూడ మంజూరు చేయించలేదు. ఇప్పటికీ ఈ పూరి ఇంట్లోనే ఉన్నాను

నాకు ఎవరు లేరు నేనుఅనాధగా. ఒక్కడినే ఉన్నానుమాకుచెందిన కొంత భూమిని ఇదే గ్రామానికి చెందిన ఒక దండకాలబ్యాచీ. చదువు సంధ్య లేని నన్ను మోసగించి మద్యం మత్తులో ఉన్న నన్ను ఏరూరు గ్రామానికి చెందిన కొందరు నా వద్ద మద్యం ఉన్న సమయంలో ఉన్న నన్ను మోసగించి కొన్ని

పేపర్లపై వేలు ముద్రలు వేయించుకున్నారు

ఈ విషయం నాకు కొద్దిరోజులుగా తెలియలేదు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాపూరీ ఇల్లు వర్షాలకు పడిపోగా మరలా తాటాకుల పూరీఇంటినీనేను కట్టుకున్నాను మాకు ప్రభుత్వం మంజూరు చేసిన కొన్ని పత్రాలు కూడా వర్షంలో తడిసి చిరిగిపోయినవి ప్రస్తుతం

నా వద్ద ప్రస్తుతంఏమీ లేవు ఆధార కార్డు మాత్రమే ఉన్నది కొన్ని జిరాక్స్ కాపీలు మాత్రమే ఇటీవల ఉన్నాయి అవి కూడానేడు కనిపించడం లేదువేలిముద్రలువేయించుకొని. నా సాగు భూమిని కొందరు తమ పేర్ల మీదరాయించుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన ఒక దండకాలు బ్యాచీ. పేర్లు గుర్తులేదు ఏరూరు గ్రామపంచాయతీలో నేనే కాకుండా మరికొందరు వద్ద కూడా ఇలాగే చేసి ఉన్నారు ఈ బ్యాచి చాలామంది వద్ద రుణాలు ఇప్పిస్తామని ఇల్లు మంజూరు చేయిస్తామని సాగుభూములు భూములు మంజూరు చేయిస్తామనికొంత మంది వద్ద ఈబ్యాచి దాదాపు పదిమంది కలసీడబ్బులు దండకాలు చేసి ఉన్నారు అందుకు సాక్ష్యం వీడియో రికార్డు కూడా ఉన్నది ప్రతి ఆదివారం ఈ పది మంది బ్యాచి మీటింగ్ పెడతారు

చీటీ రూపంలో నెలకి వంద నుంచి 500 వరకుఇంత అమౌంట్ లెక్కన వాళ్ళకీ కట్టాలి ఎందుకంటే అధికారులను కలవాలని ఆటో చార్జీలకు భోజనాలకి

ఖర్చులకుప్రజల సమస్యలు పరిష్కరించేందుకు డబ్బులు ఇవ్వాలని చాలా మంది వద్ద వసూలు చేసి ఉన్నారు అందుకు వీడియో సాక్ష్యం కూడా ఉన్నది ఇప్పటికే వీరి ఆధ్వర్యంలో కొన్నిఎకరాలు కబ్జా లో ప్రభుత్వ భూములు వీరు కబంధహస్తాలలో

ఉన్నాయి వీరు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వం మంజూరు చేసే వివిధ పథకాలు రానీయకుండా అడ్డుపడుతూ ఉన్నారు. అందుకు వీఆర్ఏ రవీంద్ర బాబు సహకారం పూర్తిగా ఉన్నది చదువు సంధ్య లేని వారి వద్ద మోసం చేసి అనేక ప్రభుత్వానికి చెందినభూములు తమ పేర్లమీద పేపర్లు స్టాంపులు మీద రాయించుకున్నారని

తెలిసింది.మా భూమి కొందరు సాగు చేస్తున్నారని వాళ్ళని పోయి అడిగితే వాళ్ళు మాపై దౌర్జన్యం చేస్తున్నారని

ఆందుకు వీఆర్ఏ రవీంద్రబాబు సహకారం

కూడా పూర్తిగా ఉన్నదని నేను. గత నెలలో గైరవగూడూరు ఆర్డీవో గారికి గైరవచిల్లకూరు మండల తాసిల్దార్ గారికి.మాభూమీకీ హద్దులు చూపించమని. అధికారులకు అర్జీలు ఇవ్వగా అందుకుస్పందించిన మండల తాసిల్దార్ గారు వీఆర్వో ఏడుకొండల గారిని విచారణకు పంపారువిచారణకు వచ్చిన వీఆర్ఏ రవీంద్రబాబు ప్రతిదానికి అడ్డుపడుతూ

ఇతనికీ సంబంధం లేని విషయాలు తల దూర్చటం వీళ్ళ భూములు అక్కడ లేదు ఇక్కడ లేదని వంకలు పెడుతున్నాడుఅడ్డుపడుతూ మా భూములు అసలు ఏమీ లేవని అమ్మి వేశానని అందరికీ చెప్తున్నాడుమా దగ్గర ఉన్న గత రెవెన్యూ వారు శాఖ మంజూరు చేసిన కాగితాల ప్రకారం భూమి కాలువలోకీ వెళ్ళిందని. విచారణకు వచ్చిన విఆర్ఓ ఏడుకొండల గారినిమరియుఏరూరు సచివాలయం సర్వేయర్ నీ వీఆర్ఏ రవీంద్రబాబు సర్వే చేయనీకుండా ప్రతిదానికి అడ్డుపడుతున్నాడుపేదవాడీ ననీకూడచూడకుండ పూరి ఇంట్లో నివాసం ఉన్న ఏవరులేనీ మాకు

చెందిన భూమి హద్దులు చూపించకుండా. వీఆర్ఏ రవీంద్రబాబు ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఈ రవీంద్రబాబు కి వెనక ఏరూరు గ్రామ పంచాయతీలోఒకపదిమంది బ్యాచి ఉన్నదని ఆ బ్యాచి వారు చెప్పేదే వేదమని వారీ మాటలు విని ఇలా వీఆర్ఏ రవీంద్రబాబు చేస్తున్నాడని తెలిసింది. ఈ వీఆర్ఏ రవీంద్రబాబు మరియు ఇదే గ్రామానికి చెందిన ఒక దండకాల బ్యాచ్ పై సదరు బాదితుడైననేను దుగ్గులూరురమణయ్య.తండ్రి వెంకటయ్య (అలియాస్) తిరుపాలయ్య అను నేను వీఆర్ఏ రవీంద్రబాబు పై చర్యలు తీసుకోవాలని గౌరవ తిరుపతి జిల్లా ఎస్పీ గారికి. గౌరవ తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి. గౌరవ గూడూరు ఆర్డీవో గారికి గౌరవ చిల్లకూరు మండల తాసిల్దార్ గారికి ఫిర్యాదు చేస్తున్నాను తక్షణ తగు చర్యలు తీసుకొని మాకు మాతోపాటు మరికొందరు ఈ విఆర్ఓ రవీంద్ర బాబు వలన మరియు ఆ పదిమంది బ్యాచి పైన చట్టరీత్యాతగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగాతమరినీ కోరుతున్నాను ఏరూరు గ్రామంకీ చెందిన దండకాల బ్యాచి నన్నుబెదిరిస్తున్నారని. గత సంవత్సరం నష్టపరిహారం కూడా నాకు ఇవ్వలేదని అలాగే చాలామందికి కూడా మంజూరు చేయలేదని అందుకే ఈ బ్యాచి తమకు అనుకూలమైన వారికి మాత్రమే మంజూరు చేయించుకున్నారని విచారణ జరిపించాల్సిందిగా మరీ మరీ కోరుతున్నాను ఈ దండకాలు బ్యాచి కరెంట్ మోటార్ల దొంగల వద్ద కొన్నికరంటుమోటర్లు దొంగల వద్ద కొని ఉన్నారని

చిల్లకూరు పోలీసులకు సమాచారం అందిందికానీ అమ్మిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారని కొన్న వారిపై ఎటువంటి చర్యలుగానీ తీసుకోలేదని కేసులు కూడా కట్టలేదని సమాచారం తెలిసింది దొంగతనంగా కరెంటు మోటర్లు అమ్మినవారిపై చిల్లకూరుపోలీసులు కేసులు కట్టారని కానీ కొన్నవాళ్లపై ఎందుకు పోలీసులు కేసులుఎందుకు కట్టలేదని వాటిపై కూడా విచారణ చేయాలని గైరవఎస్పీ గారికి కూడఫిర్యాదు చేస్తున్నాను

పోలీసులు కొన్న వారిపై కేసులు ఎందుకునమోదు చేయకుండా ఉన్నవారిపై ఎందుకు మౌనంగా ఉన్నారని వారిపై ఎటువంటి కేసులు లేకుండా చేశారని సమాచారం అందింది ఈ విషయంపై కూడా పోలీసులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని మాకుచెందినసాగు భూములు కూడరానీకుండాఇబ్బంది పెట్టిన వారు కూడాదొంగల వద్ద మోటర్లు కొన్నవారిలో

ఈ దండకాల బ్యాచికూడ ఉన్నారని వీరిపై గౌరవ తిరుపతి జిల్లా ఎస్పీ గారికి దుగ్గులూరురమణయ్య అనేనేను గైరవతిరుపతి ఎస్పీ గారికి గౌరవ గూడూరు డి.ఎస్.పి గారికి. గౌరవ . గూడూరు సిఐ గారికి

ఫిర్యాదు చేస్తున్నాను ఎన్నికల హడావుడి వలన సోమవారం నాడు జరిగే గ్రీవిండే రద్దు చేసినందున రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేస్తున్నాననీ కావున. తక్షణం చిల్లకూరు మండల తాసిల్దార్ గారు స్పందించి మాకు మరియుఏరూరు పంచాయతీలోమరీ కొందరికి జరిగిన జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని. గత 20 సంవత్సరాలుగా పూర్ ఇంట్లోనే నివాసం ఉన్నా ననీకనీసంవిద్యుత్ సౌకర్యం కూడా లేదని

నాకు ఏవరులేరనినేను అనాదనీ.నాకుజరీగిన అన్యాయంపై అధికారులు స్పందించాలని

నన్ను మోసం చేసిభూమిని వేలిముద్రలు ద్వారా రాయించుకున్న వారిపై చర్యలు తీసుకుని

మా భూమి మాకు మంజూరు చేయాలని తమరినికోరుతున్నాను

ఇట్లు తమ విధేయుడు
దుగ్గులూరు రమణయ్య. తండ్రి వెంకటయ్య అలియాస్ తిరుపాలయ్య
ఏరూరు గ్రామపంచాయతీ
చిల్లకూరు మండలం
తిరుపతి జిల్లా
ఆధార్ నెంబర్
సెల్ నెంబర్
9618481246.

శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

సికె న్యూస్ ప్రతినిధి:(రాజ్ కుమార్)ఏప్రిల్ 1 :వనస్థలిపురం లోని పై ఎలక్ట్రానిక్స్ పక్కన చింతలకుంటలో చలివేంద్రం స్థానిక కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ ,వేములయ్య గౌడ్, భవన శ్రీనివాస్, దుర్గాప్రసాద్ ప్రెసిడెంట్ జ్యోతి సయి, వైస్ ప్రెసిడెంట్ రామ, రాజేశ్వరి జనరల్ సెక్రెటరీ పద్మావతి జాయింట్ సెక్రెటరీ మమత ట్రెజరర్ భవ్య లక్ష్మి ,శశికళ స్పోర్ట్స్ సెక్రటరీస్ విజయలక్ష్మి, సత్యవతి కల్చరల్ సెక్రటరీస్ రామ, పద్మావతి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దేవాకి ,రత్నకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల,ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.సోమవారం నాడు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 1052 ప్రిసైడింగ్ అధికారులకు,1054 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పి.ఓ, ఎ.పి.ఓ. అధికారుల పాత్ర కీలకమని,పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల,ముఖ్యంగా ఇ.వి.ఎం. యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని, బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్,మెటీరియల్స్, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై అవగాహన పొందాలని, పోలింగుకు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని,నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు,ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని,పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఫామ్ 17-%జ% లో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-%ూ% నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీరందరూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 %ఱ% ద్వారా వివరాలు ఇవ్వాలని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, అందుకు గాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ శిక్షణ, అవగాహన కల్పించారు.

బిజెపి,దాని మిత్రపక్ష పార్టీలను ఓడించండి..

- మోడీ ప్రభుత్వం మతం పేర సాగిస్తున్న విధ్వంసాన్ని తిప్పికొట్టాలి.
- దేశాన్ని మతోన్మాద శక్తుల నుండి కాపాడుకోవాలి..
- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఉభయ పార్టీల నాయకుల పిలుపు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,దేశం అత్యంత ప్రమాదకర పరిస్థి తుల్లో ఉందని, మోడీ ఆధ్వర్యంలో బిజెపి ఆర్ఎస్ఎస్ సంగ్ పరివార శక్తులు అమలు చేస్తున్న బ్రాహ్మణీ య హిందుత్వ ఫాసిస్టు విధానాల తో దేశానికి ముప్పు తలపెడుతున్నారని దేశసంపదలను, వనరులను, అడవులను, భూములను కారు చౌకగా గుజరాత్ మిత్రులైన అంబానీ, ఆదానీలకు అప్పగిస్తు న్నారని వారికి బినామీగా వారికి మోడీ ఉన్నాడని రానున్న ఎన్నిక లలో బిజెపి దాని మిత్ర పక్షాలైన పార్టీలను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి మోకాళ్ళ మురళీ కృష్ణ అన్నారు. మోడీ దాని ఏజెంట్లను ఓడించనట్లయితే తెలుగు రాష్ట్రా లతో పాటు దేశం అంతా తీవ్ర ప్రమాదంలో మునిగి పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పార్లమెంటు ఎన్నికలలో సిపిఐ (ఎం.ఎల్) మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ పోటీ చేస్తున్నారు.కామ్రేడ్ మురళీ కృష్ణ ను సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్ర సి(యతీ%శీ%ద్ర కుమార్) పార్టీ బల పరుస్తుందని వారు తెలిపారు.

మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్లసమా వేశంలో ఎం పీ అభ్యర్థి మోకాళ్ల మురళీ కృష్ణ, సి.పి.ఐ.,ఎం.ఎల్.(ఎన్.డి) రాష్ట్ర నాయకులు జే.సీతారా మయ్య,భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్ల డబ్బును రప్పించి ప్రతి కుటుంబానికి 15 లక్షలు అకౌంట్లో వేస్తామని,రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని, గుజరాత్ మోడల్ గా దేశాభివృద్ధిని ప్రపంచ స్థాయిలో మొదటి శ్రేణిలో నిలబెడతానని అనేక హామీలను ఇచ్చారని తమ హామీలను అమలు చేయలేదన్నారు.పైగా ప్రభుత్వ రంగసంస్థలైన కంపెనీలు రక్షణ రంగం, బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్ని%శీ%టిని ప్రైవేటీకరణ చేయడం వల్ల కోట్లాదిమంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. ఉద్యోగాలు అడిగితే మిర్చి బండ్లు వేసుకొని బజార్లో బతికే వాళ్లకు పని కల్పించినట్లు సిగ్గు ఎగ్గు లేకుండా ప్రధానమంత్రి ప్రకటించారని విమర్శించారు. దేశంలోని ఖనిజ సంపదలను తన బినామీలైన అధాని,అంబానీలకు అప్పగించేందుకు యుద్ధం చేస్తున్నా దని ఆదివాసులను అడవుల నుండి తరిమి వేస్తున్నాడని విమర్శించారు.మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా హిందూ ముస్లిం పేరుతో దేశంలో మతోన్మాద మంటలను రగిలిస్తున్నారని,దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నా రని వారు విమర్శించారు. రానున్న ఎన్నికలలో బిజెపి దానికి అనుచరులుగా ఉన్న రాజకీయ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించకుంటే భారతదేశం మరణశయ్యపై ఉన్నట్లు అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, విప్లవ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ నాయకులు పెద్దగోని ఆదిలక్ష్మి,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, ఆర్.లక్ష్మి,డివిజన్ అధ్యక్షులు కోడె%శీ% రాధ,వినోద,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకు లు కొండలరావు,సాధనాల రవి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో ఇంటి ఇంటికి కాంగ్రెస్.

- మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి.
- భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ సోమవారం భద్రాచలం లో ఇంటింటి కి బొట్టు పెడుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాగాల శ్రీనివాస రెడ్డి, రామిరెడ్డి, భూక్యా రంగా, భాష, రాము, రాణి, కల్యాణి, కుమారి,రూప,జానకి,జయ తదితరులు పాల్గొన్నారు

ఏప్రిల్ 07 తేదిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష.

- మరియు మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీ (ఎం పి సీ) లో ప్రవేశ పరీక్ష.
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01, వరంగల్ జిల్లా అశోక్ నగర్ లోని తెలంగాణ గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్లో ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ప్రవేశానికి 18 మార్చ్ 2024 వరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ఈనెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ బడునని, అలాగే మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీ (ఎం పి సీ) లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అట్టి ప్రవేశ పరీక్ష ప్రతిభా కళాశాల (ఎస్ ఓ ఈ) ఖమ్మం నందు జరుగునని ఆయన అన్నారు.

ఇట్టి ప్రవేశ పరీక్షకు హాజరగు గిరిజన విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్, తుమ్మి వెంకటేశ్వర రాజు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులకు చెక్ పెట్టవచ్చు..

- భద్రాచలం ఏ ఎస్ పి పారితోస్ పంకజ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,భద్రాచలం పట్టణంలోనీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే..... అందుకు ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క అవస్యకత పై పట్టణంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అందుకు స్పందించిన ఆటో యూనియన్ నాయకులు మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలో 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏ ఎస్ పి పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు. మరియు ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతర ప్రక్రియ గా ఉంటుందని తెలిపారు మరియు ప్రజలను చైతన్య పరిచి సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, టౌన్ ఎస్ఐ పీ.వీ.యన్.రావు, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ దే విజయం

- పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే
- కార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో మల్లు రవిని గెలిపించాలి
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదు
- కొల్లాపూర్ ఫంక్షన్ హాల్ లో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అచ్చంపేట్, కల్వకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ కమిటీ సభ్యుల ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరి గానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేసిందని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను చేసిన తప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. మీ అసమర్దత వల్లే నేడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాజకీయ లబ్ధి పొందేందుకు పంటలు ఎండిపోయినాయి అంటూ జిల్లా పర్యటనలు చేస్తున్నారని మంత్రి మాజీ ముఖ్యమంత్రి నీ విమర్శించారు. చేసేదంతా చేసి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన మాట్లాడుతూ అన్నారు.

దళితులకు మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇచ్చినా ఏ ఒక్క హామీని నెరవేర్చని ఘనత కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టయినా పూర్తి చేశారా..?, ఈ ప్రాంతానికి కనీసం నీళ్లు ఇవ్వాలన్న ఆలోచనైనా చేశారా? యువతకు ఉద్యోగాలు ఇచ్చారా, పల్లెలను అభివృద్ధి చేశారా? ఏం చేశారని బీఆర్ఎస్ నాయకులు ఇవాళ ఓట్లు అడుగుతున్నారని ఆయన గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, మాజీ ఎంపీ మందా జగన్నాథం, మాజీ మంత్రి చిత్త రంజన్ దాస్, జగదీశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు

పార్టీ కార్యకర్తలతో సమావేశమైన టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

1 ఏప్రిల్ సి కె న్యూస్ గుంతకల్ నియోజకవర్గం గుంతకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు) సమావేశంలో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూపార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ప్రతి ఒక్క కార్యకర్త సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే చేయగలడు అని చెప్పారు పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం ప్రతి ఒక్కరి కోసం నేను అండగా ఉంటానని , ప్రతి ఒక్క కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరుతూ వచ్చాడు %శ్రీ% పార్టీ

సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ముగించాడు

విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:భువనగిరి ఎస్ వి హొటల్లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ స్కాలర్ షిప్ బకాయిలు 7200 కోట్లు విడుదల చేయాలి లేనియెడల కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు.100 రోజుల్లోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వంద రోజులు గడిచిన ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదని, విద్యార్థుల సమస్యలు తీరలేదని అన్నారు. అదేవిధంగా లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బి జె పి6,బి ఆర్ ఎస్ 4, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 2 టికెట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.అన్ని పార్టీలు బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు బీసీ కార్పొరేషన్లను 56కు పెంచాలన్నాలని,తక్షణమే ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్ విద్యార్థుల సమస్యలు మరియు అన్ని రంగాల సమస్యలు పరిష్కరించాలన్నారు లేకుంటే లోక్ సభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు.ఈ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాసాల యాదయ్య గౌడ్, నల్లమాసం నాదం,ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు పరధిన్,మనోజ్,మురళి, యూసన్, హాయ్ కిరణ్, మల్లేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ సత్రం నిర్వాహకులను సన్మానించిన డాక్టర్ వంగపల్లి...

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం ఆవరణలో అఖిలభారత శ్రీశైల క్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రంను సందర్శించి భోజన ప్రసాదాలు స్వీకరించి సత్ర నిర్వాహకులను ఘనంగా సత్కరించారు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి.ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అన్నపూర్ణ సత్రం గౌరవ అధ్యక్షులు గిద్దలూరు శాసనసభ్యులు వైశ్యరత్న అన్న వెంకట రాంబాబు గారి ఆధ్వర్యంలో అధ్యక్షులు వెగ్గ వెంకట శ్రీనివాసులు ,ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి రంగయ్య గుప్తా,కోశాధికారి గోల్ల సుబ్బరత్నం, ఉపాధ్యక్షులు ముస్త్యాల సత్తయ్య మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శులు సహాయ కార్యదర్శి ల పేర్లను వింటుంటే ఈ యొక్క సత్రానికి బలరామకృష్ణులు, కృష్ణార్జునలుగా ఒకరికొకరు సహాయ సహకారాలతో సత్రాన్ని అతి బ్రహ్మాండంగా నిర్వహిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజన సదుపాయాన్ని కల్పించడం ఆర్యవైశ్యుడిగా నేను గర్వించుచున్నాను అన్నారు. సత్రానికి విచ్చేసే ఆర్యవైశ్య భక్తులను పేద ధనిక అనే భేదం లేకుండా వచ్చిన ప్రతి ఆర్యవైశ్య భక్తుని అక్కున చేర్చుకుని వారికి కావలసిన వసతి సదుపాయాన్ని భోజన సదుపాయాన్ని కల్పించడం వారి యొక్క సేవా నిరతికి నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ సత్ర కార్యాలయ మేనేజర్ వై వెంకటరావు,కార్యాలయ ఇంచార్జ్ లు కే మల్లికార్జున, పావనిలను శాలువాతో సత్కరించి యాదాద్రి బ్రహ్మోత్సవాల లడ్డు ప్రసాదాన్ని అందించారు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. కార్యాలయం మేనేజరు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యాదాద్రి సమీపంలోని కాచారం కైలాసపుర శ్రీ వాసవి రేణుక బసవ లింగేశ్వర దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గత మూడు దశాబ్దాలుగా శ్రీశైల దేవస్థానానికి వచ్చిన ప్రతిసారి సత్రాన్ని సందర్శించి వెళ్లడం మాకు ఎంతో ఆనందదాయకమని ఆధ్యాత్మిక సేవలో పయనిస్తూ ఎంతోమంది ఆర్యవైశ్యులను సేవా కార్యక్రమాలకు పురమాయించడం వారికే సాధ్యమని వారికి వారి కుటుంబానికి ఎల్లప్పటికీ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సతీమణి విజయలక్ష్మి, ఎస్ ఎన్ తెలుగు న్యూస్ ఛానల్ సిఎండి సామా శ్రీధర్ దంపతులు,నేను సైతం రండి సమాజానికి సేవ చేద్దాం ట్రస్ట్ చైర్మన్ వెంకట్ ,ఫోర్ ఫౌండర్స్ సినీ బ్యానర్ భాగస్వామి గౌరీశెట్టి శ్రీనివాస్ దంపతులు, ప్రముఖ పూజా స్టోర్ నిర్వాహకులు గంధం శ్రీనివాస్ దంపతులు ,మరియు సామా నరేష్ గంధం వెంకట్ శివకుమార్ ప్రశాంత్ కుమార్ పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థికి నవోదయ సీటు

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గండికోట యశ్వంత్ 2024 –25 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తిలో సీటు పొందారు.ఈ సందర్భంగా మోటకొండూరు సెయింట్ పీటర్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మీసాల రాజయ్య కరెస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్ మాట్లాడుతూ మోటకొండూరు మండలంలో గత 19 సంవత్సరాల క్రితం స్థాపించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత సెయింట్ పీటర్స్ పాఠశాల అని అన్నారు.ఇంకా భవిష్యత్తులో మరేందరో విద్యార్థులను మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మీసాల రాజయ్య కరస్పాండెంట్ కానుకంట్ల రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి..

- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:లోక్సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్ తెలిపారు.సోమవారం నాడు ఆయన తన ఛాంబరులో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశమై మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లా లోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం లోని 127-%ూ% సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని,ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని,అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని తెలిపారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని,అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు,కరపత్రాలు,ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా,సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు.ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతిపై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రోఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం ధరకు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు.ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా,నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు.సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి,శ్రీకాంత్,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

"మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం"

- ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా నాయకుల పిలుపు

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:మహనీయులు బాబు జగజీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతుల సందర్భంగా ఈనెల 5వ తేదీ నుండి 14వ తేది వరకు జరిగే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు

సోమవారం జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,బట్టు రామచంద్రయ్య,బుగ్గ మైసయ్య, జనగాం పాండు తదితరులు ప్రసంగిస్తూ కుల,మత,రాజాకీయాలకు అతీతంగా ప్రతీఒక్కరు మహనీయుల జయంతి ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని,మహనీయుల ఆశయాలను ఈ ఉత్సవాల సందర్భంగా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహ,పడిగల ప్రదీప్,సురుపంగ శివలింగం, కార్తాల శ్రీనివాస్,ఇటుకల దేవేందర్,దొడ్డి యాదగిరి, దుబ్బ రామకృష్ణ,సురుపంగ సుభాష్,ఏశాల అశోక్,దేవరకొండ నర్సింహ చారి,మంగ ప్రవీణ్,క్యాసగళ్ల చందు,అన్నంపట్ల కృష్ణ,కుతాడి సురేష్,బాణోత్ భాస్కర్ నాయక్,దిరావత్ రాజేష్ నాయక్,నాగారం శంకర్,బుగ్గ దేవేందర్,నిలుగొండ శివశంకర్ దర్గాయి జహంగీర్,దర్గాయి దేవేందర్,చిలవేరు రమేష్,కొల్లారి హరీష్,వద్దిగల దాస్,బర్రె నరేష్,కర్నాల రమేష్, కోళ్ల భిక్షపతి,పొట్ట కిరణ్,సిర్పంగా చందు,కానుకుంట్ల రమేష్ ,చుక్క స్వామి,పులిగిల్ల బాలయ్య,పల్లెర్ల వెంకటేశం,బొల్లెపల్లి అశోక్, ఎర్ర శ్రీరాములు
తదితరులు పాల్గొన్నారు.

విజయ్ గాంధీని పరామర్శించిన అల్లపల్లి- గుండాల కాంగ్రెస్ కమిటీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,బూర్గంపహాడ్ గత 10 రోజుల నుండి విపరీతమైన జ్వరంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాల పై ఆత్మీయంగా పరామర్శించిన అల్లపల్లి, గుండాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామనరసయ్య, కోడెం ముత్యమాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొంబోయిన ముత్తయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ దే విజయం

- పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే
- కార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో మల్లు రవిని గెలిపించాలి
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదు
- కొల్లాపూర్ ఫంక్షన్ హాల్ లో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అచ్చంపేట్, కల్వకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ కమిటీ సభ్యుల ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరి గానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేసిందని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను చేసిన తప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. మీ అసమర్థత వల్లే నేడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాజకీయ లబ్ధి పొందేందుకు పంటలు ఎండిపోయినాయి అంటూ జిల్లా పర్యటనలు చేస్తున్నారని మంత్రి మాజీ ముఖ్యమంత్రి నీ విమర్శించారు. చేసేదంతా చేసి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన మాట్లాడుతూ అన్నారు.

దళితులకు మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇచ్చినా ఏ ఒక్క హామీని నెరవేర్చని ఘనత కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టయినా పూర్తి చేశారా..?, ఈ ప్రాంతానికి కనీసం నీళ్లు ఇవ్వాలన్న ఆలోచనైనా చేశారా? యువతకు ఉద్యోగాలు ఇచ్చారా, పల్లెలను అభివృద్ధి చేశారా? ఏం చేశారని బీఆర్ఎస్ నాయకులు ఇవాళ ఓట్లు అడుగుతున్నారని ఆయన గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, మాజీ ఎంపీ మందా జగన్నాథం, మాజీ మంత్రి చిత్త రంజన్ దాస్, జగదీశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు

వాకాడులో బాలకృష్ణ సేవ క్షేత్రంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశం

తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి:వాకాడు మండలంలోని బాలకృష్ణ సేవా క్షేత్రమునకు విచ్చేసిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ ఈ సమావేశానికి హాజరైనారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా. ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి. ఈ సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 4-4-2024 తేదీన తిరుపతి జిల్లాలో బస్సు యాత్ర ప్రారంభమైన అనంతరం నాయుడుపేట లో సిద్ధం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభను నాయకులు కార్యకర్తలు అందరూ జయప్రదం చేయాలని కోరారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పినారు. వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి ఆ పార్టీలో మంచి స్థానం సంపాదించుకున్న తర్వాత పార్టీని వదిలి వేరే పార్టీలలో చేరి తల్లి లాంటి పార్టీని తిట్టేవాళ్ళకి ప్రజలు ఎవరు ఓటు వేయరని చెప్పారు.ప్రజలకు,

ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో క్షేత్రస్థాయిలో లంచాలకు తావులేకుండా కుల మత ప్రాంత వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడంలో కీలకంగా ఉన్న వాలంటీర్లపై రాష్ట్ర మాజీ ఎన్నికల ప్రధాన అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ద్వారా టిడిపి నాయకులు వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి అసత్య ఆరోపణలతో ఫిర్యాదులు చేయిస్తున్నారని చెప్పినారు. వాలంటీర్ల అందరికీ వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.

మహిళలతో మమేకం-స్త్రీ శక్తి తో శచీ దేవి

సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)

ఒంగోలు శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి గారి సతీమణి శ్రీమతి. బాలినేని శచీదేవి గారు తేదీ. సోమవారం ఒంగోలు నగరంలోని 19 వ డివిజన్ భాగ్యనగర్ 4 %ష్ట్ర% లైన్ కృష్ణ మెమోరియల్ స్కూల్ దగ్గర సాయి మహారాజా అపార్ట్మెంట్స్ దగ్గర నుండి మహిళలతో మమేకం- స్త్రీ శక్తితో శచీదేవిఅనే కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు మీకు మేము అండగా ఉంటాం అని అన్నారు సంక్షేమ పథకాలు అందాలంటే మరల సీఎం జగన్ సీఎం కావాలని అన్నారు ఈ కార్యక్రమానికి మన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

- **పి పి సి సెంటర్ ను వ్యవసాయ మార్కెట్ లో ప్రారంభించిన ఆర్డీవో శ్రీనివాసులు**

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 01: రైతులు తమ ధాన్యాన్ని తూర్పారబట్టి తేమ శాతం 17 మించకుండా కొనుగోలు కేంద్రానికి తేవాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు

క్వింటాలలో ఏ గ్రేడ్ రకానికి 2203 రు సాధారణ రకము 2183 రు గా మద్దతు ధర పొందవలెనని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున రెడ్డి గ మండల వ్యవసాయ అధికారి స్వర్ణ ఏపిఎం స్వరూప రాణి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య సెక్రటరీ నరేందర్ రెడ్డి లింగగిరి సెక్రటరీ జనార్ధన్ రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీని మళ్లీ గెలిపించి సంక్షేమ పాలనను కొనసాగించుకుందాం

ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

01ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య) సోమవారం కొనకనమిట్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొనకనమిట్ల మండలం ఆత్మీయ సమావేశంలో ,ఎమ్మెల్యే అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థులు అన్నా, కుందూరు ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకారెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు ఏఐసీసీ చెర్మన్ జంకే ని గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి వైఎస్సార్సీపీని మళ్లీ గెలిపించి జగనన్న సంక్షేమ పాలనను కొనసాగించుకుందామని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. సోమవారం కొనకనమిట్లలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన కొనకనమిట్ల మండల వైసీపినాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యుడు తమ పరిధిలోని ప్రతి కుటుంబం చేత ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ గజమాలతో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు అన్నా రాంబాబు, కుందూరు నాగార్జున రెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ జంకె వెంకట రెడ్డి గార్లను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంతనూతలపాడు శాసన సభ్యులు సుధాకర్ బాబు గారు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి గారు, వైసీపీ ముఖ్య నాయకులు వెన్

భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా కాయం.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ నరసయ్య గూడెం గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ

పదేళ్ల అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే

కార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేని పార్టీ టిఆర్ఎస్ పార్టీ.

పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని .

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని . సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేసిందని,.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

చెలరేగిపోతున్న బిల్డర్లు పర్మిషన్ ఒకటి నిర్మాణం ఇంకొకటి పి ఎన్ ఆర్ లో ఆగని అక్రమ నిర్మాణాలు.

- భవిష్యత్తు అవసరాలకు కోసం పార్కింగ్ స్థలం వదలాలి.
- సెట్ బ్యాక్ ఎక్కడ కనపడవు.
- వీటికి తోడు విచ్చలవిడిగా పెంట్ హౌస్ నిర్మాణాలు
- పిఎన్ఆర్ టౌన్షిప్ అక్రమ నిర్మాణాలకు అడ్డ

సీకే న్యూస్ ప్రతినిధి /పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో పిఎన్ఆర్ టౌన్షిప్ లో ఆగని అక్రమ నిర్మాణాలు గ్రామపంచాయతీ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేసిన పట్టించుకోని యజమానులు జోరుగా నిర్మాణాలు జి ప్లస్ 2 కు అనుమతి తీసుకొని నాలుగో ఐదు అంతస్తులు నిర్మాణం చేపడుతున్నారు గతంలో స్వయంగా జిల్లా అధికారులు వచ్చి పంచాయతీ అధికారులతో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఇలాగే నిర్మాణాలు చేపడితే యజమానులపై ప్రభుత్వపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆనాడే చెప్పారు అయినా బిల్డర్లు అలాంటి హెచ్చరికలు బేఖాతరు చేసి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు బిల్డర్లు మాయమాటలు చెప్పి వినియోగదారులకు అపార్ట్మెంట్లు. అమ్మేస్తున్నారు కొనేముందు ఒకసారి ఆలోచించి వీటికి సరైన పత్రాలు ఉన్నాయా పర్మిషన్ ఉందా అని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని కొనవాల్సిందిగా మనవి ఇలాంటి అక్రమ నిర్మాణాలు ఆపకుంటే గ్రామ పంచాయితీకి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

- శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అక్కినేని. లోకేష్
- భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ%ఃి% బి సి ఏ %ఠి% జెర్సీలను ఆవిష్కరించిన డాక్టర్ అక్కినేని లోకేష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 01,భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ బి సి ఏ వారి జెర్సీ టీ షర్టులను ముఖ్యఅతిథి శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అక్కినేని లోకేష్ ఆవిష్కరించారు. ఆవిష్కరించిన టీషర్టులను క్రీడాకారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంతంలో చిన్న వయసు నుండే క్రికెట్లో శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు లల్లు, కుప్పాల.తేజ ,ఆనంద్ అభినందించారు. ఈ ప్రాంతం లో చిన్న పిల్లలు చిన్న వయసు నుంచే క్రీడల పట్ల ఇష్టాన్ని గుర్తించి శిక్షణకు పంపిస్తున్న తల్లిదండ్రుల ను కూడా అభినందించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.

చిన్నతనం నుంచే క్రికెట్ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే పట్టుదల సాధన ముఖ్యమని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించి భద్రాచలం కు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. అలాగే నిర్వాహకులు తేజా, ఆనంద్ లు మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి క్రికెట్ అండర్ 14 కు మా అకాడమీ నుండి సెలక్షన్ అయ్యారని తెలిపారు. భవిష్యత్తులో కూడా మా అకాడమీ నుండి జాతీయ స్థాయిలో ఆదే విధంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు కుప్పాల .తేజ, లాల్లు , ఆనంద్,పట్టణ క్రీడభిమాని కానిస్టేబుల్ చందు, శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు, శ్రీ సురక్ష హాస్పిటల్ మేనేజర్ కొప్పుల. మురళి తదితరులు పాల్గొన్నారు

BEST CRICKET ACADEMY
Summer Camp - 2024
Best Cricket Academy, junior College Ground, Bhadrachalam
Activities
For Boys and Girls (Above 5Years)
Regular Fitness
Batting Drills

అను ప్రమాదాలు పట్ల అవగాహన అవసరం.

- **విశ్వశాంతి విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన.**

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవ విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులకు క్షేత్రస్థాయి బోధనలో భాగంగా అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు.

సత్తుపల్లి ఫైర్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వరదలు, ఉప్పెనలు సంభవించినప్పుడు ఏర్పడే నీటి ప్రమాదాలు , షార్ట్ సర్క్యూట్స్ తదితర సందర్భాల్లో ఏర్పడే కరెంటు ప్రమాదాలు, మంటలు వ్యాప్తి కారణంగా జరిగే పలు రకాల అగ్ని ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఫైర్ బుల్లెట్ గురించి, అగ్నిమాపక యంత్రంలో ఉండే పరికరాలు, ప్రమాదం సంభవించినప్పుడు సినిమాకు ఒక సిబ్బంది వస్తువులు విద్యార్థులకు వివరించారు. ఆ శాఖ లీడింగ్ ఫైర్ ఫైర్ మాన్ కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు, సిబ్బంది ఫైజుద్దీన్, నరేష్ ,వీరబాబు ,గోపి తదితరులు మంటలు ఆర్పే విధానం, ప్రమాదం నుంచి బయటపడే పద్ధతి గురించి ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు మాట్లాడుతూ

అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవించినప్పుడు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఫైర్ సిబ్బందికి సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా “ఆపదమిత్ర” కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ దే విజయం.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు జక్క జంగారెడ్డి కాంచనపల్లి గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జక్క జంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ

పదేళ్ల అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే

కార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేని పార్టీ టిఆర్ఎస్ పార్టీ.

పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని .

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని . సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేసిందని,.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ దే విజయం.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి మొగిలి పాక గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ

పదేళ్ల అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే

కార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేని పార్టీ టిఆర్ఎస్ పార్టీ.

పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని .

పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని . సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేసిందని,.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

వడదెబ్బ,డీ-హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలి...

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

Chief Secretary

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 01:ప్రస్తుత ఏప్రిల్,మే మాసాల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీ-హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో త్రాగు నీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ధాన్యం కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం,దాన కిషోర్, క్రిష్టినా చోంగ్తు,సందీప్ సుల్తానియా,పౌర సరఫరాల శాఖ కమీషనర్ డీ.ఎస్. చౌహాన్, జీహెచ్ ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్,సీడీఎంఏ దివ్య, విద్యా శాఖ కమీషనర్ దేవసేన, కుటుంబ ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, ఈ రెండు మాసాల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం లలో 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా వేసవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలను పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు.

ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఐ.వీ ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామని,వాటిఅన్నింటినీ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని శాంతి కుమారి వెల్లడించారు. అదేవిధంగా, ఓఆర్ఎస్ పాకెట్లను కూడా ప్రతీ ఆశా కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఉపాధి హామీ పనుల కేంద్రాలవద్ద కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలు, వృద్దులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.మంచినీటి సరఫరా పర్యవేక్షణకు స్పెషల్ అధికారులు రాష్ట్రంలో మంచినీటి సరఫరాను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్టు సి.ఎస్ తెలిపారు. ప్రతీ రోజు మంచినీటి సరఫరా ను పర్యవేక్షించడానికి ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని, ప్రతీ వార్డు, గ్రామానికి మండల స్థాయి అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం జిల్లాలో మంచినీటి సరఫరాను పర్యవేక్షిస్తారని అన్నారు. ఏగ్రామంలో నైనా మంచినీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే,ఆయా గ్రామాల్లోని వ్యవసాయ బావుల నుండి అద్దె ప్రాతిపదికపై నీటిని సరఫరా చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని అందించాలన్నారు. ఇప్పటికే,అన్ని గ్రామాలు,వార్డులలోని బోరుబావుల మరమ్మతులు, ఫ్లషింగ్ లను పూర్తి చేయడంతోపాటు పైప్ లైన్ల లీకేజీలను అరికట్టడం జరిగిందని తెలియచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి పాలేరు జలాశయానికి తాగునీటి అవసరాలకు నేడు ఉదయం కృష్ణా జలాలను విడుదల చేయడం జరిగిందని, ఈ జలాలు పాలేరు ప్రాజెక్టుకు చేరుకునేలా నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలుకు 7149 కేంద్రాల ఏర్పాటు..రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోలుకు 7149 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, మరో నాలుగైదు రోజుల్లో ఈ కేంద్రాలన్నీ ప్రారంభమవుతాయని తెలియ చేశారు. ఇప్పటికే, ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో ప్రయివేటు కాంటాలను తెరిచి ఎం.ఎస్.పీ కన్నా తక్కువ ధరకు కొనుగోళ్లు చేసే వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్రంలో మనవూరు -మనబడి కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటినీ సంబంధిత ఏజెన్సీల ద్వారా వెంటనే ప్రారంభించి, వాటి పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొక్క బోర్రయ్య కి నివాళులర్పించిన.. తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ, ఏప్రిల్, 1,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్క బసవయ్య అన్నయ్య మొక్క బోర్రయ్య ఇటీవల మృతి చెందారు.

సోమవారం వారి నివాసమందు దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు బొడ్డు వెంకటేశ్వరరావు దగ్గుల రఘుపతి రెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి హాజరై

ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

టీడీపీ పార్టీలో చేరిన షేక్ బడేషా

01మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య) సోమవారం ఉదయం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 12వ డివిజన్ కు చెందిన వైసీపీ నాయకులు షేక్ బడేషా గారు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఒక సైనికుడిలా పనిచేసి టీడీపీ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు కార్యక్రమం లో షేక్ రియాజ్ గారు,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

క్రీడలతో శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసం

-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
-ముగిసిన చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్
-విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 1:క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడిపల్లి గ్రామంలోని ముసుకు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో గత 16 రోజులుగా నిర్వహించిన చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిసాయి. గెలుపొందిన జట్టులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేతకు లక్ష రూపాయలు సాయిరాం రియల్ ఎస్టేట్స్ (వెన్ రెడ్డి నవీన్ రెడ్డి), రెండవ బహుమతి విజేతకు 50 వేల రూపాయలు శ్రీతన్ ట్రేడర్స్ (ఉస్కాకుల సురేష్ గౌడ్ బాలగోని శ్రీకాంత్ గౌడ్) లకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ స్పాన్సర్స్ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి ,ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచరుడు పబ్బు రాజు గౌడ్ ,సింగిల్ విండో చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నారాయణపురం ఎంపీపీ గుప్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎంపిటిసి కొండల్ రెడ్డి, చిట్టెంపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్, అంతటి బాలరాజు గౌడ్, బొబ్బిళ్ళ మురళి, పందుల రాజేష్ గౌడ్, రావుల స్వామి, కొండూరి వెంకన్న గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్ ,ఇప్ప వెంకటేష్, సామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి సురిగి శ్రీనివాస్ గౌడ్, మాధగోని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్, ఎర్ర విక్రమ్ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్ కళ్లెం దయాకర్ రెడ్డి, బండమీది వెంకటేష్ ఎర్రగోని లింగస్వామి, ఊదరి నరసింహ, వల్లభోతు నారాయణ, పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఆర్గనైజర్ సుర్వి మహేష్ గౌడ్, కేతరాజు మహేష్ కేతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి ఎస్ ఐ కొండలరావు

నూతనకల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ

UTHANKALL PREMIER LEAGUE
173,174,175

ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నూతనకల్ ప్రీమియర్ లీగ్ (%చీ ౢా ౢా%) ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తల్లాడ ఎస్సై కె. కొండలరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని చెడు అలవాటులకు దూరంగా ఉంటూ, గ్రామ గ్రామ అభివృద్ధిలో యువత భాగ్యస్వామ్యులు అవ్వాలని ఆయన కోరారు.

ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటయ్య, వరి కొల్లి రమేష్, ఎన్. పి .ఎల్ టోర్నీమెంట్ నిర్వాహకులు సలీం సుందర్,వంశీ,నెల్లూరి అనిల్,ఉదయ్ కిరణ్, తరుణ్ సాయి, క్రికెట్ ప్లేయర్స్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలో సిఎంఎస్ లంచావతారం..?

సి కె న్యూస్ 01ఏప్రిల్ గుంతకల్ నియోజకవర్గ రిపోర్టర్ (రాజు)గుంతకల్ సమాచార్ :- దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్లోని అతిపెద్ద రైల్వే హాస్పిటల్లో ఆసుపత్రి సిఎంఎస్ గజలక్ష్మి ప్రభావతి లంచాఅవతారం ఎత్తరని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వే ఆసుపత్రిలో సఫాయి వాలాలను ఇతర శాఖ విభాగాలకు మళ్లించాలన్న నిబంధనలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే రైల్వే ఆసుపత్రిలో పనిచేస్తున్న 24 మంది సఫాయి వాలాలలో సీనియర్లకు సముచిత న్యాయం చేయాలని సిఎంఎస్, ఏసిఎంఎస్, స్టేనో అధికారులకు విన్నవించుకున్నారు. అయితే అధికారులు వారి మాటలను పెడచెవిన పెట్టి స్క్రీనింగ్ పేరుతో మాయమాటలు చెప్పి మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. 21 సంవత్సరాలుగా పనిచేస్తున్న సఫాయివాలాలను కాకుండా కొత్తగా విధులను నిర్వహిస్తున్న జూనియర్ సఫాయివాలాలకు రైల్వే ఆసుపత్రిలో అటెండర్ పోస్టులను అప్పనంగా కట్టబెట్టడంపై పలు విమర్శలకు దారితీస్తుందని మండిపడ్డారు. పైగా సీఎంఎస్ గజలక్ష్మి ప్రభావతి న్యాయం చేస్తామని చెప్పి ఆమె బదిలీ వెళ్తున్న సమయంలో జూనియర్ సఫాయివాలాలకు అటెండర్ పోస్టులను కట్టబెట్టడం అన్యాయమని సీనియర్ సఫాయివాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ఆసుపత్రి సీఎంఎస్ లంచం తీసుకుని జూనియర్ సఫాయి వాలాలకు అటెండర్ పోస్టులను కట్టబెట్టారని సీనియర్ సఫాయి వాలాలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే డివిజనల్ అధికారులు స్పందించి విచారణ చేసి సీనియర్ సఫాయివాలాలకే మొదట ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

జవహర్ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ముస్లిం సోదరుల ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మరియు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ ముజీబుద్దీన్ మరియు జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం అధ్యక్షులు పాషా మియా, మైనార్టీ సోదరులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

టీడీపీ పార్టీని గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరిది

ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్

సి కె న్యూస్ సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 7వ డివిజన్ (కమ్మపాలెం)నందు జనసేన నాయకులు పల్లా ప్రమీల గారి ఆధ్వర్యంలో టీడీపీ మరియు జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఈ సమావేశం ఉద్దేశించి జనార్దన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క జనసేన, బీజేపీ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి రేపు రాబోయే ఎలక్షన్స్ లో ముందుకు పోవాలని ఈ సందర్భంగా సూచించడం జరిగినది.ఒంగోలు నియోజవర్గంలో అభివృద్ధి మరియు రాష్ట్ర భవిష్యత్తు మంచి మార్గంలో నడవాలన్నా మరలా తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.ప్రతి ఒక్క కార్యకర్త కూడా ఒక సైనికుడిలా పని చేసి ఒక్కొక్క కార్యకర్త 10 ఓట్లు బాధ్యతగా తీసుకొని వేపించి తెలుగుదేశం పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్, జాడా బాల నాగేంద్ర, దాచర్ల రావణయ్య, చెన్నారెడ్డి రాంబాబు, వర్ష్ వర్త్, రావుల పద్మజ, కే కుసుమకుమారి, ఆర్ల వెంకట రత్నం, షేక్ హాజీమునిషా, బందారు మదన్, ఎద్దు శశికాంత్ భూషణ్, చలపతి రాంబాబు, నిడమానూరి పావని, పసుపులేటి సునీతా, పల్లపోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగినది.

“లా అండ్ ఆర్డర్ “తుచా తప్పకుండ పాటించాలి DSP కిషోర్ బాబు.

01ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)
సోమవారం నాడు ఒంగోలు %=ఃఖా% కార్యాలయం లో రాబోయే సార్వత్రిక ఎన్నికల మీద ఒంగోలు %=ఃఖా% గారి ఆధ్వర్యంలో పోలీస్ ఉన్నతాధికారులు,పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు %=ఃఖా,+ఎ% సుబ్బారెడ్డి గారు %ఃఖ్రా% కిషోర్ బాబు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ,%ఃఖ్రా% కిషోర్ బాబు మాట్లాడుతూ.. రాబోయే ఒంగోలు నియోజకవర్గం లో అసెంబ్లీ, పార్లమెంట్ కు సంబందిం అలానే పోలీస నియోజకవర్గం రాజకీయ పార్టీల వారు వారి నాయకులు, కార్యకర్తలు “లా అండ్ ఆర్డర్ “ తప్పకుండ పాటించాలి, అనుమతి పొందిన నిబంధనల కు విరుద్ధంగా పో కూడదు,ఎలక్షన్ రూల్స్ విరుద్దంగా ఒకరి మీద వ్యక్తి గత ఆరోపణలు చేసుకోకూడదు సోషల్ మీడియా, లోకల్ %ఒఎ% ఛానల్స్ అభ్యన్తరకరమైన పోస్టులు గాని ఆరోపణలు చెయ్యకూడదు, కోడ్ వచ్చిన నాటి నుండి ప్రచారం రాత్రి 10 గంటల లోపే చెయ్యాలి, పోలింగ్ రోజు గొడవలు చేసిన, కావ్వింపు చర్యలకు పాల్పడిన వారిమీద క్రిమినల్ కేసులు పెట్టటం జరుగుతుంది, ఎలక్షన్ కు సంబందించిన కేసులలో ఉన్న వారి మీద ఇప్పటి కేసులు 2010 నుండి ఇప్పటికి నడుస్తున్నాయని అందువలన ఎవరు కూడా కేసులలో ఇరుక్కోవద్దని కోరారు, మే 13 తేది న సెంట్రల్ ఫోర్స్, %జఞాఖీ% బాలాగాలు, ఒంగోలు నగరం, రెండు మండలాల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలన చేస్తాయి. పోలింగ్ రోజు ఓటర్ల భయబ్రాంతులకు గురిచేయ్యటం గాని వారిని ఓటు వెయ్యకుండా అడ్డు పడటం గాని చేస్తే వెంటనే వారిమీద కేసులు పెట్టటం జరుగుతుందని కనుక “లా అండ్ ఆర్డర్ “ మరియు ఎన్నికల నియమావాళి ప్రతిఒక్కరు తప్పక పాటించాలని తెలిపారు. ప్రతి ఓటరు కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్చాగా ఓటు వేసుకునేలా రాజకీయ పార్టీల వారు పోలీస్ అధికారులకు, ఎన్నికల అధ

ప్రతిఒక్కరు సైనికుడిలా పనిచేయాలి-దామచర్ల జనార్ధన్

10ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)
సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 7వ డివిజన్ (కమ్మపాలెం)నందు జనసేన నాయకులు పల్లా ప్రమీల ఆధ్వర్యంలో టీడీపీ మరియు జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఈ సమావేశం ఉద్దేశించి జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క జనసేన, బీజేపీ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి రేపు రాబోయే ఎలక్షన్స్ లో ముందుకు పోవాలని ఈ సందర్భంగా సూచించడం జరిగినది.ఒంగోలు నియోజవర్గంలో అభివృద్ధి మరియు రాష్ట్ర భవిష్యత్తు మంచి మార్గంలో నడవాలన్నా మరలా తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.ప్రతి ఒక్క కార్యకర్త కూడా ఒక సైనికుడిలా పని చేసి ఒక్కొక్క కార్యకర్త 10 ఓట్లు బాధ్యతగా తీసుకొని వేపించి తెలుగుదేశం పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్, జాడా బాల నాగేంద్ర, దాచర్ల రావణయ్య, చెన్నారెడ్డి రాంబాబు, వర్ల్స వర్త్, రావుల పద్మజ, కే కుసుమకుమారి, ఆర్ల వెంకట రత్నం, షేక్ హాజీమునిషా, బండారు మదన్, ఎద్దు శశికాంత్ భూషణ్, చలపతి రాంబాబు, నిడమానూరి పావని, పసుపులేటి సునీతా, పల్లపోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగినది.

జనసేన పార్టీలో భగ్గుమన్న వర్గ విభేదాలు

01ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య)
ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తలలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.ఆదివారం ఓవర్గం కంభం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బెల్లంకొండ సాయిబాబు నే మాకు ఇన్ ఛార్జ్ గా కావాలని బెల్లంకొండ సాయిబాబు ఇక్కడ ఇన్ ఛార్జ్ గా ఉండగా ఆమంచి స్వాములకు ఇక్కడ ఏమి పనిని ప్రశ్నిస్తున్నారు.సోమవారం మరో వర్గం కంభం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బెల్లంకొండ సాయిబాబు జనసేన పార్టీకి నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని ఆమంచి స్వాములను గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ గా పార్టీ అధిష్టానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.జనసేన పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమనడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై విలేకరుల సమావేశం నిర్వహించిన బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐఏఎస్, మరియు ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

- **సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమవుతుంది: జిల్లా కలెక్టర్**
- **ఎన్నికల ప్రచారం చేసే అభ్యర్థులు తప్పని సరిగా ప్రచార అనుమతులు పొందాలి:జిల్లా ఎస్పీ**
- **ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము: జిల్లా ఎస్పీ**

ఏప్రిల్ 1 సి కె న్యూస్ బాపట్ల ప్రతినిధి:సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై ఏప్రిల్ 1న సోమవారం కలెక్టరేట్ ఆవరణలోనే స్పందన సమావేశ హాలు నందు జిల్లా కలెక్టర్ శ్రీ పి.రంజిత్ బాషా ఐఏఎస్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ విలేకరుల సమావేశం నిర్వహించినారు.

సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమై 25వ తేదీతో ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన 26వ తేదీ ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాల ఉపసంహరణ ప్రక్రియ 29వ తేదీన ముగుస్తుందన్నారు. మే నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలపై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపామన్నారు. 1,510 పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, ర్యాంప్, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని వాటి వద్ద వెబ్ క్యాస్టింగ్, అబ్జర్వర్ల నిఘా ఉంచామన్నారు. సర్వీస్ ఓటర్లు, విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వినియోగించుకునే అంశాలపై అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను అందిస్తామన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. వివిధ రాజకీయ పార్టీ అభ్యర్థులు కూడా తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని అనుసరించి ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలంటే తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు. ప్రచార అనుమతులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆఫ్లైన్లో గాని, ఆన్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల లోపు అనుమతులు మంజూరు చేయబడతాయన్నారు. గతంతో పోలిస్తే ఎన్నికల ప్రచారానికి దరఖాస్తు చేసుకునే విధానం చాలా సులభతరం అయిందన్నారు. సువిధ యాప్ లో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని, సరైన అనుమతులు లేకుండా ఎక్కడైనా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తరువాత బ్యాంక్ సెక్యూరిటీ సిబ్బంది తప్ప ఎవరు కూడా ఆయుధాలు కలిగి ఉండడం కానీ, ప్రదర్శించడం గాని చేయరాదన్నారు. ఎవరైనా ఆయుధాలను కలిగి ఉన్న, ప్రదర్శించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మొత్తం 137 లైసెన్స్ కలిగిన తుపాకులు ఉన్నాయన్నారు. వాటిలో 86 తుపాకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 51 తుపాకులు బ్యాంకింగ్ సెక్టార్లలో విధులు నిర్వహిస్తున్న వారి వద్ద ఉన్నాయన్నారు.

జిల్లాలో డిసెంబర్ కు ముందు 508 నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిని ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో పెండింగ్ వారెంట్ లు లేవన్నారు.

జిల్లాలో మొత్తం 913 లొకేషన్ లలో 1510 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. వీటిలో 269 లొకేషన్ లో ఉన్న 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జిల్లాలో మొత్తం 12 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వీటిలో 9 జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన మూడు చెక్ పోస్ట్ లను అంతర్గతంగా జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ లలో నిరంతరం 24/7 వాహన తనిఖీలు నిర్వహించే విధంగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను సీజ్ చెయ్యడం జరుగుతుందన్నారు.

ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి జిల్లాలో మొత్తం 18 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్క బృందంలో 12 మంది సభ్యులు ఉంటారన్నారు.

గత సంవత్సరం డిసెంబర్ నెల నుండి 2024 మార్చి 15వ తేదీ వరకు జిల్లాలో పాత నేరస్తులు, రౌడీలను సెక్షన్ 110(%వ%) సి.ఆర్.పి.సి కింద 184 కేసులలో 488 మందిని, ఎన్నికల సమయంలో అల్లర్లు గొడవలు చేయడానికి అవకాశం ఉన్న వారిని సెక్షన్107 సి.ఆర్.పి.సి కింద 499 కేసులలో 7557 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తరువాత 15 రోజుల వ్యవధిలో సెక్షన్ 107 సి.ఆర్.పి.సి కింద 36 కేసులలో 264 మందిని, సెక్షన్ 110(%వ%) సి.ఆర్.పి.సి క్రింద 19 కేసులలో 66 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

గత సంవత్సరం డిసెంబర్ నుండి 2024 మార్చి 15వ తేదీ వరకు 1366 కేసులలో 12,785 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. సీజ్ చేయబడిన మద్యం విలువ సుమారు రూ.49,79,406/- ఉంటుందన్నారు. అదేవిధంగా నాలుగు కేసులలో 478.7 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. దాని విలువ సుమారు రూ. 24,95,500/- ఉంటుందన్నారు. రూ.2,45,07,890/- నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత 2024 మార్చి 16 నుండి 31 వ తేదీ వరకు 15 రోజుల వ్యవధిలో 154 కేసులలో సుమారు రూ.8,68,890/- విలువ గల 10,126 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. మద్యాన్ని అక్రమ రవాణా చెయ్యడానికి ఉపయోగించిన 14 వాహనాలను కూడా సదరు కేసులలో సీజ్ చేయడం జరిగిందన్నారు. వాటి విలువ సుమారు రూ.43,98,000/- ఉంటుందన్నారు. నగదు రూ. 91,15,630/- ను సీజ్ చేయడం జరిగిందన్నారు.

2019లో ఎన్నికల సమయంలో 119 కేసులలో సుమారు రూ.18,31,989/- విలువ గల 3878 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల తో పోలిస్తే ఇప్పటికే 400% అధికంగా మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు.

జిల్లాకు మొత్తం రెండు బి.ఎస్.ఎఫ్ ప్లాటూన్ లు వచ్చాయన్నారు. వాటిని చీరాలలో, బాపట్ల లో ఉంచడం జరిగిందన్నారు. వీరిని సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహించడానికి, చెక్ పోస్ట్ లలో వాహనాలను తనిఖీ చేయు సమయంలో, ఎక్కడైనా శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించే క్రమంలో వీరిని వినియోగించడం జరుగుతుందన్నారు.

ఎవరైనా ఎక్కడైనా ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే సి - విజిల్ యాప్ లో పిర్యాదు చెయ్యవచ్చునన్నారు. సి - విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు.

మీడియా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా పోలీసులతో గుంటూరు రేంజ్ డిఐజి జి.పాల్ రాజు సమీక్షా సమావేశం.

రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించిన గుంటూరు రేంజ్ డిఐజి జి. పాల్ రాజు ఐపీఎస్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

ఇప్పటి వరకు జిల్లాలో తీసుకున్న చర్యల గురించి వివరించిన ఎస్పీ వకుల్ జిందాల్.

పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలి: డిఐజి పాల్ రాజు

సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచి, చెడునడత కలిగిన వ్యక్తులను బైండోవర్ చెయ్యాలి: డిఐజి

ఏప్రిల్ 1 సి కె న్యూస్ బాపట్ల ప్రతినిథి.
పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ డిఐజి జి.పాలరాజు ఐపీఎస్ సూచించారు. ఏప్రిల్ 1న సోమవారం గుంటూరు రేంజ్ డిఐజి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసినారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి డిఐజి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సమీక్షించినారు పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా , సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి తగిన సూచనలు తెలియజేసినారు.

ముందుగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చెయ్యబడిన కేసుల గురించి, సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమ మధ్యల గురించి, చెక్ పోస్ట్ ల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి, బైండోవర్ చెయ్యబడిన వారి గురించి, ఎన్నికలకు సంబందించిన ఇతర వివరాలను గురించి పిపిటి ద్వారా క్లుప్తంగా డిఐజి కి వివరించారు.



అనంతరం డిఐజి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరంలో ఎన్నికలు నిర్వహిస్తూ, ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా వారిలో భరోసా కల్పించాలన్నారు. జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు తరచు సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలోని చెడునడత కలిగిన వ్యక్తులు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాంతిభద్రతకులకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే బైండోవర్ చేయాలన్నారు. పెండింగ్ లో వున్నా అరెస్ట్ వారెంట్ లను వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, అరెస్ట్ పెండింగ్ వున్న కేసులలో ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చెయ్యాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను కట్టడి చెయ్యాలన్నారు. ప్రతిరోజు ఫ్లాగ్ మార్చ్ లు, ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే వెంటనే ఆ ప్రదేశానికి చేరుకునే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ , రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ , బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ , చీరాల డిఎస్పీ బి.ప్రసాద్ , సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ , ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్ , ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.బాలమురళీ కృష్ణ, ఎలక్షన్ సెల్ సిఐ లు ఏ.శ్రీనివాస రెడ్డి, సిహెచ్.సింగయ్య, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది కోసం నూతన విశ్రాంతి గదులు

- **నూతన హంగులతో ఆధునీకరించిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వు డ్యూటీ ఆర్ఎస్సై మరియు గార్డ్ రూమ్ లను ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపియస్**
- **సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తాం జిల్లా ఎస్పీ.**

సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)
జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఒంగోలులోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లోని ఏఆర్ కార్యాలయ ఆవరణం నందు నూతన హంగులతో ఆధునీకరించిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వు డ్యూటీ ఆర్ఎస్సై మరియు గార్డ్ రూమ్ లను సోమవారం జిల్లా ఎస్పీ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముందుగా జిల్లా ఎస్పీ గార్డ్ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి వేదమంత్రాలు నడుమ నూతనంగా నిర్మించిన ఏఆర్ డ్యూటీ ఆర్ఎస్సై మరియు గార్డ్ రూములను ప్రారంభించారు.

ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని, వారి అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, నూతన సౌకర్యాలతో డ్యూటీ ఆర్ఎస్సై మరియు గార్డ్ రూమ్ లను చక్కగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. శాంతిభద్రతలు, బందోబస్తులు, ఎస్కార్ట్ మరియు ఇతర విధులకు ఆర్ఎస్సై లు ప్రణాళికాబద్ధంగా డ్యూటీలు కేటాయించుటకు డ్యూటీ ఆర్ఎస్సై రూము అలాగే విరామ సమయంలో ఏఆర్ గార్డ్ సిబ్బంది తగిన విశ్రాంతి తీసుకోవడానికి గార్డ్ రూమ్ దోహదపడుతాయన్నారు. పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వహించడానికి తగిన సౌకర్యవంతమైన సదుపాయాలు కల్పించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారు అని అన్నారు. రానున్న రోజుల్లో సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తామని ఎస్పీ తెలిపారు. రూములను ఆధునీకరించడంలో కృషి చేసిన అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో %ూఖ్రా% (క్రైమ్ కృష్ణ, సీతారామి రెడ్డి, ఆర్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.